
మార్గం చూపిన పుస్తకం 2
తావో మార్గం
madhu ronda

సన్మార్గ సిద్ధాంతం

1

మార్గం గురించి చెప్పే మార్గం శాశ్వత మార్గం కాదు.

పెట్టబడిన పేరు శాశ్వతమైన పేరు కాదు.

పెరులేనిది నింగికి,నెలకి ఆరంభం.

పేరు అన్నింటికీ మాతృమూర్తి.

మీ కోరికలను పారద్రోలండి, నిగూఢ రహస్యాన్ని చూస్తారు.

మీ మనసు కోరికలతో నిండి పోతే కేవలం స్పష్టంగా ఉన్నవే చూస్తారు

ఈ రెండూ(కోరిక,రహస్యం) వేరుగా పిలవబడతాయి

ఐనా ఆరంభంలో అవి రెండూ ఒక్కటే .

ఈ ఆరంభమునే రహస్యము అని పిలుస్తారు.

చీకటిలో చీకటి,రహస్యమంతటికి సింహద్వారము.

* పూర్తిగా అసంభవాన్ని నమ్ముతున్న భావన ఇక్కడ వ్యక్తం అవుతుంది.

అంతరాత్మ ఆహారం

2

ఆకాశం క్రింద అందరూ అందాన్ని అందంగానే చూస్తారు ఎందుకంటే ,

కేవలం వారు వికృతాన్ని కూడా చూస్తారు కనుక.

అందరూ మంచిని మంచిగా ప్రకటిస్తారు కేవలం ఎందుకంటే,

వారు చెడుని ప్రతిఘటిస్తారు కనుక.

అందువలన ,కొంత మరియు అల్పం ఒకదానికొకటికి జన్మనిస్తాయి.

కష్టము,తేలిక ఒకదానినొకటి పూర్తి చేస్తాయి.

పొడవు,పొట్టి ఒకదానినొకటి అలంకరించుకుంటాయి.

ఎక్కువ,తక్కువ ఒకదానినుంచి ఒకటి పుడతాయి.

స్వరాలు,రాగాలు ఒకదానిలో ఒకటి ఇమిడి పోతాయి.

ముందూ, వెనుకా ఒకదాని వెంట ఒకటి వస్తాయి.

ఈ విధంగా,నిజమైన మనిషి కష్టపడకుండా శ్రమిస్తాడు,

మాటలు లేకుండా చెప్తాడు.

అన్నింటి కోసం ఏమీ ఉంచుకోడు.

అధికారం కోసం వాదించక అన్నింటినీ పెంచుకో

కృతజ్ఞత ఆశించక ఉపయోగపడు,

పని చేసి ముందడుగు వేయి.

నీ కష్టం ఫలితాలు చిరకాలం నిలుస్తాయి.

*విలువలు,నమ్మకాలను కేవలం సంస్కృతి తయారు చేయదు.అవి ప్రపంచంలో జీవిత సమతూకాన్ని నిలుపే రెండు గొప్ప విరుద్ధాల పరస్పర భాగము.మన నమ్మకాలు నిజాన్ని చుట్టే శాశ్వత సత్యాలు అని నమ్మటం విచారకర దురహంకారము.ఈ నమ్మకాన్ని వదలటమే క్షేమము.

సద్దు చేయకుండటం

3

ప్రతిభావంతులను పొగడక పోరు తప్పిస్తావు.

వస్తువులు పొందటం కష్టసాధ్యమైనప్పుడు వాటి విలువ

కట్టకపోతే తస్కరణ ఆగుతుంది.

ఆశించదగ్గ వస్తువులను చూపకపోవటం హృదయంలో

అయోమయాన్ని ఆపుతుంది.

కనుక,నిజమైన మనిషి హృదయంలో కోరికలను ఖాళీ చేసి పరిపాలిస్తాడు.

ఆకలిని అన్నంతో నింపి,లక్ష్యాలను సడలించి,శరీరాన్ని బలపరుస్తాడు.

ప్రజలు మాములుగా ఉంటూ, కోరికలనుంచి స్వేచ్ఛగా ఉంటే,

నీరు మరియు రాయి

43

అన్ని పదార్థాలకు లోబడినది ,అన్నిటి కంటే గట్టి వాటిని గెలుస్తుంది

సారం లేనిది, గుంతలు లేని దానిలోకి ప్రవేశిస్తుంది.

కనుక,నేను శ్రమ పడకుండా చర్యల విలువ తెలుసుకుంటాను.

మౌనం నుంచి నేర్చుకొన్న పాఠాలకంటే,

శ్రమ లేకుండా చేసిన చర్యలకంటే,

ఆకాశం క్రింద కొన్ని వస్తువులు ఎక్కువ మేలు కలుగజేస్తాయి.

సిరి-సంపద

44

నీ పూర్ణత్వం లేక శరీరం:ఏది ప్రముఖం?

నీ శరీరం లేక నీ ఆస్తులు:ఏది ఎక్కువ విలువైనది?

లాభమా లేక నష్టమా:ఏది ఎక్కువ హానికరం?

ఇలా లోభి ఎక్కువ చెల్లిస్తాడు.

నిల్వలు ఉంచిన వాడు ఎక్కువ నష్టపోతాడు.

నీకు ఉన్న దానితో తృప్తి చెందు నీవు అవమానపడవు

ఎప్పుడు నిలిపివేయలో తెలుసుకో నీవు ఆపద నుంచి రక్షించబడతావు

కేవలం ఈ విధంగానే నీవు ఎక్కువ కాలం నిలిచి ఉంటావు

యదార్థ శక్తి

45

గొప్ప సమాంతరం వంకరగా కనిపిస్తుంది.

గొప్ప నైపుణ్యం వక్రంగా కనిపిస్తుంది.

గొప్ప వాగ్ధాటి నత్తిలా వినిపిస్తుంది.

కదలిక చలిని ఎదుర్కొంటుంది,నిశ్చలం వేడిని జయిస్తుంది

ప్రశాంతం,నిశ్శబ్దం ఆకాశం క్రింద అంతటినీ సరిజేస్తుంది.

కొంత కోరిక

46

సన్మార్గం ప్రపంచంలో వ్యాపించినప్పుడు

వేగాశ్వాలు పొలాల్ని సారవంతం చేస్తాయి.

సన్మార్గాన్ని లెక్కజేయనప్పుడు,

యుద్ధాశ్వాలు సరిహద్దు భూముల్లో సాకబడతాయి.

కోరికలను పోషించటం కంటే పెద్దదైన తప్పు లేదు.

అసంతృప్తి కంటే పెద్ద విపత్తు లేదు.

అత్యాశ కంటే పెద్ద ఆపద లేదు.

కనుక,నీవు తృప్తి చెందితే

నీకు ఉంటుంది కావలిసినంత.

దూరపు చూపు

47

బయటకు వెళ్ళ కుండా నీకు ప్రపంచం దారి తెలుస్తుంది.

మార్గంలో నిలకడ

59

అన్యులను పాలించటానికి స్వర్గసేవ చేయటానికి
మధ్యస్థమము కంటే మేలైనది లేదు.
మధ్యస్థం పాటించే మనిషి సహజ పథానికి తిరిగి వస్తాడు
పథానికి తిరిగిరావటం పుష్కలంగా ధర్మాన్ని తెస్తుంది
ధర్మానికి ఈ మంచి పాదు ఎప్పటికీ ఒకరి ఆధీనంలోకి పోదు
ఒకరి ఆధీనంలోకి రాని ధర్మానికి హద్దులు ఉండవు
హద్దులు లేని ధర్మాత్ముడు ఒక్కడే నాయకునిగా సరిపోతాడు
దేశమాతను కలిగి ఉన్న నాయకుడే చాలా కాలం ఉంటాడు
దీనినే చెట్టు బెరడును అదుపు చేసి వెరును లోతుగా తీసుకువెళ్ళటం అంటారు
నీ జీవితాన్ని వెలుగులో పెట్టటం నేర్చుకుంటే నీవు చాలా కాలం ఉంటావు

నిలిచి ఉండు

60

ఒక పెద్ద దేశాన్ని పాలించటం ఉంటుంది చిన్న చేపను వండినట్లు.
ఆకాశం క్రింద ఉన్న అందరూ పాలించబడనిస్తే సన్మార్గాల్లో
దెయ్యాలు తమ బలం చూపించవు.
అవి శక్తి హీనులని కాదు కానీ అవి,
తమ శక్తిని ప్రజలకు హాని చేయటానికి వాడవు.
కేవలం అవి మాత్రమే కాదు శక్తిగలవి,ప్రజలకు హాని తలపెట్టేవి.
అసలైన మనిషి ప్రజలకు హాని తలపెట్టడు.
ఎప్పుడైనా హాని కలగక పోతే,
ఆ శక్తి అందరి ధర్మంలోకి పారుతుంది.
*"హానికార ఆత్మలు" దయ్యాలు,వాటికీ అవి చెడ్డవి కావు కానీ పట్టుకుంటే అవి ప్రమాదకారులు.శక్తితో పూనుకున్న పాలకుడు ప్రజలకూ,స్వంత అంతరాత్మకూ హాని చేస్తాడు.స్వతంత్రుల విషయంలో దీని అర్థం ఏమంటే:విజ్ఞతగల ఆత్మలు తమని వెంబడించే భాదిత ఆత్మలను విడిచిపెట్టవు,అణచి పెట్టవు;అవి దారిలో తారస పడే బలానికి ఆద్యాత్మిక శక్తి భాగము.

తక్కువయి ఉండు

61

ఒక గొప్ప దేశం అన్ని ప్రవాహాలు కలిసే
లోతట్టు నేల లాంటిది.
ఆకాశం క్రింద అన్నిటిలో
నారి నరుడిపై తన స్తబ్దతతో పైచేయి సాధిస్తుంది
ఆమె స్థానువు కాబట్టి క్రింద ఉంటుంది.

కాబట్టి,గొప్ప దేశం తీసుకుంటే క్రింది స్థానం
అది చిన్న దేశంపై సాధిస్తుంది విజయం
చిన్న దేశం తీసుకొంటే క్రింది స్థానం
అది గొప్ప దేశంపై సాధిస్తుంది విజయం
కనుక,ఒకటి క్రిందకు జరిగి సంపన్నం అవుతుంది
ఇంకొకటి క్రింద ఉంది సంపన్నం అవుతుంది

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Tao+Margam+Margam+Chupina+Pustakam+2](http://kinige.com/book/Tao+Margam+Margam+Chupina+Pustakam+2)**

* * *